విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 29, మార్చి 2024

ప్రత్యామ్నాయంగా ఫొటో గుర్తింపు కార్డు చూపాలి

- ఓటర్లంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి

విశాలాంధ్ర–అనంతపూర్ వైద్యం: సార్వత్రిక ఎన్నికలు - 2024లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన సమయంలో ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా ఫోటో గుర్తింపు కార్డులను చూపించి ఓటు వేయవచ్చన్నారు. ఎలక్షన్ కమీషన్ 1993 ఆగస్టు 28వతేదీన ఎలక్టర్ల ఫోటో ఐడెంటిటీ కార్డ్ (ఈపిఐసి)ని ఎలక్టర్లం దరికీ జారీ చేయాలని నిర్దేశిస్తూ ఆదేశాలు ఇవ్వ బడినది. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల ప్రకారం దేశంలోని దాదాపు 100 శాతం ఓటర్లకు ఎలక్టర్ల ఫోటో గుర్తింపు కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈపిఐసి జారీ చేయబడిన ఓటర్లు తమ ఓటు వేసే ముందు తమ గుర్తింపు కోసం ఈ పి ఐ సిని పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు వేయాలన్నారు. ఎపిచుకో ఈ పి ఐ సి లభ్యంగా లేని ఓటర్లు ఈ క్రింది ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు పత్రా లలో ఒకదానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. ఏ గుర్తింపు కార్డులు చూపించి ఓటు హక్కు వినియోగించు కోవచ్చంటే..: ఆధార్ కార్డ్, ఎమ్‌జిఎన్ ఆర్‌ఈజిఏ జాబ్ కార్డ్, బ్యాంక్/ పోస్టాఫీసు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్‌లు, కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేయబడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డ్, ఎన్‌పిఆర్ కింద ఆర్ జి ఐ జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారతీయ పాస్‌పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం/ పీఎస్ యూలు/ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన ఫోటోతో కూడిన సేవా గుర్తింపు కార్డులు, ఎంపీలు/ ఏం ఎల్ఏలు/ ఎమ్‌ఎల్‌సిలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డులను ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు హక్కును వినియోగిం చుకో వాలన్నారు.ఎన్నికల కమిషన్ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అత్యవసర సేవలు అందించే 33 శాఖల ఉద్యోగులకు
పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ అవకాశం

డీఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర అనంతపురం వైద్యం : భారత ఎన్నికల కమీషన్ వారు ప్రస్తుతం జరగబోవు సాధారణ ఎన్నికలలో అత్యవసర శాఖల ఉద్యో గులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారని డిఆర్ఓ జి.రామ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం అనంత పురం కలెక్ట రేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అత్య వసర సేవలు అందించే 33 శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడంపై అవగాహన కల్పించడంలో భాగంగా ఆయా శాఖల హెచ్ఓడిలతో డీపీఓ మరియు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ప్రభాకర్ రావుతో కలిసి డీఆర్ఓ సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ సాధా రణ ఎన్నికల్లో అత్యవసర సేవలు అందించే 33 శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తూ ఎన్నికల సంఘం నోటిఫై చేసిందని, ఎన్నికల తేదీన ఎవరైతే అత్యవసర సేవల ఉద్యోగులు డ్యూటీలో ఉన్నారో వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయుటకు అవకాశం కల్పించా రన్నారు. ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికా రులు నోడల్ అధికారులను ఏర్పాటు చేయాల న్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయమై ఆయా శాఖల పరిధిలో ఉద్యోగులకు అవగాహన కల్పించాలన్నారు. మెట్రో, రైల్వే రవాణా (ప్రయాణికుల, సరుకు రవాణా) సేవలు, పోలింగ్ రోజు కార్యకలా పాలను కవర్ చేయ డానికి కమిషన్ ఆమోదంతో అధికార లేఖలు జారీ చేయబడిన మీడియా వ్యక్తులు, విద్యుత్ శాఖ, బీఎస్ఎన్ఎల్, పోస్టల్ టెలిగ్రామ్, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, రాష్ట్ర మిల్క్ యూనియన్ మరియు మిల్క్ కోఆపరేటివ్ సొసైటీలు, ఆరోగ్యశాఖ, ఫుడ్ కార్పొరేషన్, విమానయానం, రోడ్డు రవాణా సంస్థ, అగ్ని మాపక సేవలు, ట్రాఫిక్ పోలీస్, అంబులెన్స్ సేవలు, షిప్పింగ్, ఫైర్ ఫోర్స్, జైలు, ఎక్సైజ్, వాటర్ అథారిటీ, ట్రెజరీ సర్వీస్, అటవీ, సమాచార, ప్రజా సంబంధాల శాఖ, పోలీసు, పౌర రక్షణ హెూంగార్డులు, ఆహార పౌర సరఫ రాలు,వినియోగదారుల వ్యవహారాలు, శక్తి, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో తదితరాలు..

చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: మండలంలోని కల్లుహొళ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి, దేవగిరి గ్రామానికి ఓ మహిళా పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలి పిన వివరాలు కల్లుహొళ గ్రామానికి చెందిన గోవిందు(43) మద్యానికి బానిసై కుటుంబ సభ్యులను రోజు డబ్బులు అడిగేవాడు. డబ్బులు ఇచ్చే తీరాలని కోరగా భార్య బేస్త ఈరమ్మ ఇవ్వకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఈనెల 26వ తేదీన గ్రామ శివారులో పురుగుల మందు తాగాడు. స్థానికులు బళ్లారి విమ్సు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిది. మృతుడికి భార్య బేస్త ఈరమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

దేవగిరి గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రసన్న (47) కొంతకాలంగా మానసిక ఆరోగ్యం బాగా లేకపోవడంతో బుధవారం పురుగుల మందు తాగింది కుటుంబ సభ్యులు బళ్లారి విమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొం దుతూ గురువారం ఉదయం మృతి చెందింది. మృతురాలి కుమారుడి హేమంత నాగ వెంకట సాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుంతకల్లు ఎమ్మెల్యే టికెట్ యాదవులకు కేటాయించాలి

- టీడీపీ అధినేత నారా చంద్రబాబుకు వినతి

విశాలాంధ్ర–అనంతపురం అర్బన్ : గుంతకల్లు ఎమ్మెల్యే సీటు యాదవులకు కేటాయించాలని గురువారం రాప్తాడులో నిర్వహించిన ప్రజాగళం సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ అధినేత చంద్ర బాబుకు తిరుగు ప్రయాణంలో అనంతపురంలోని ఆర్డిటి స్టేడియం దగ్గర గుంతకల్లు యాదవ సంఘం నాయకులు వినతిపత్రం అంద జేశారు. గుంతకల్లు యాదవ సంఘం కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సోదరులకు పార్టీ ఆవిర్భావం నుంచి ఇంత వరకు ఎక్కడా అవకాశం కల్పించలేదన్నారు. కేవలం రెండు లక్షల జనాభా కలిగిన చేనేత కులానికి ఎమ్మెల్యే సీటు కేటాయించారు. కానీ మూడు లక్షలు జనాభా కలిగినటువంటి యాదవులకు మాత్రం ఉమ్మడి అనంతపురం జిల్లాలో అవకాశం కల్పించలేదని గుర్తు చేశారు. 2019 ఎలక్షన్ ప్రచార సమయంలో గుత్తి పట్టణమునందు బహిరంగ సభలో ప్రసంగిస్తూ రాబోయే రోజులలో యాదవులకు సముచిత స్థానం కల్పిస్తాననిమాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల్లో యాదవులకు ఒక ఎమ్మెల్యే సీటు కేటాయిస్తారని యాదవ సోదరులందరూ ఎంతో ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో 38వేల పైచీలుకు యాదవ ఓటర్లు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి గత 15 సంవత్సరములుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడుయాదవ్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మా యాదవ సోదరుడు అయిన వెంకట శివుడు యాదవ్‌కి గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే వారిని అఖండ మెజార్టీతో గెలిపించి మీకు బహు మానంగా ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో గుంతకల్లు నియోజక వర్గం యాదవ సంఘంనాయకులు రామచంద్రయాదవ్, శేఖర్ యాదవ్, సాయి ప్రసాద్‌యాదవ్, రామాంజియాదవ్, ఏకాంత మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

- **టీడీపీ హయాంలో అన్ని వర్గాలకు మేలు జరిగింది..**
- **ఉపాధి అవకాశాలు కల్పించారు.**
- **ఎన్నికల ప్రచారంలో టీడీపీ నాయకులు**

టీడీపీలో చేరిన వారితో పరిటాల సునీత ..

విశాలాంధ్ర–బొమ్మనహాళ్ : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చంద్రహాస్, టిడిపి నాయకుడు సప్తగిరి సత్యనారాయణ అన్నారు. మండలంలోనిఉం తకల్లు గ్రామంలో గురువారం బాబు షురిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిం చారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాలవ శ్రీనివాసులకు ఓటువేసి గెలిపించాలన్నారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రతి గడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తే ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలు అందుతాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంఆర్‌సి మల్లన్న, దిలీప్, లేపాక్షి, హనుమంతరావు, కించప్ప, కాసిం వలి, సురేంద్ర బాబు, జనసేన మండల కన్వీనర్ శివరాజ్, సికిందర్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

- **ఉరవకొండలో తాగునీటి సమస్య పరిష్కరించడంలో వైఫల్యం**
- **టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్**

ప్రచారంలో పాల్గొన్న టీడీపీ అభ్యర్థి కేశవ్..

విశాలాంధ్ర–ఉరవకొండ : తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఉరవకొండ నియోజకవర్గం ఆ పార్టీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం ఉరవకొండ పాతపేటతో పాటు వివిధ వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో తాము చేపట్టిన ప్రచార యాత్ర ఆశీర్వాద యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఐదేళ్ల కాలంలో వైసీపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్క రించడంలో ఘోరంగా విఫల మైందన్నారు. ఉరవకొండ ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు అన్నారు. పది రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేస్తున్నారని నీటి సరఫరాపై పూర్తిగా నిర్లక్ష్యంగా ఈ ప్రభుత్వం, అధికారులు వ్యవహరి స్తున్నారు అని ఆరోపిం చారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మంచినీటి ట్యాంకులు పైప్‌లైన్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అదనంగా ఒక్క నీటిచుక్క కూడా తీసుకురాలేక పోయారన్నారు. ఉరవకొండలో రానున్న రోజుల్లో తాగునీటి సమస్య మరింత తీవ్రం అవుతుందని ఇదే విషయాన్ని తాను కలెక్టర్ కూడా లేఖ రాసినప్పటికీ అధికా రులు ఎవరూ స్పందించలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతిరోజు మంచి నీటిని అందించే కార్యక్రమాన్ని చేపడతా మన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గౌతం కుమార్ పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

- చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుందాం

- శింగనమల నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ

మాట్లాడుతున్న శింగనమల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి శ్రావణి శ్రీ

విశాలాంధ్ర–శింగనమల: వైసీపీ పార్టీ ఐదేళ్ల పాలనలో 15 ఏళు వెనక్కివెళ్లి పోయిందని, అభివృద్ధికి ఎంత మాత్రం నోచుకోక ఆమడ దూరంలో ఉందని శింగనమల నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు, గురువారం శింగనమల నియోజక వర్గంలోని బుక్కరాయసముద్రం మండలంలో టిడిపి తలపెట్టిన ప్రజాగళం రోడ్ షోలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు తో కలిసి ప్రసంగించారు, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజలందరికీ మేలు చేకూరిందని, వైసీపీ ప్రభుత్వ హయాంలో దోచుకోదోచుకో అన్నచందంగా తయారయిం దని దుయ్యబట్టారు, ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయినా శింగన మల నియోజకవర్గం లో అగ్రవర్ణాల ఆధిపత్య పోరు అధికమైందని ఆవేదన వ్యక్తం చేశారు, నియోజకవర్గ వ్యాప్తంగా ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకొని సంపాదన నే ధ్యేయంగా మలుచుకున్నారని మండిపడ్డారు, రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త రథచక్రాలై కదిలి తెలుగుదేశం గెలుపు కోసం పాటుపడాలని సూచించారు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్తముందుకు కదలాలన్నారు, అధినేత ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రజలకు చాలా ప్రయోజనం కలుగుతుందన్నారు, నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించి సెంటిమెంటును రుజువు చేయాలన్నారు, కార్యక్రమంలోశింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మురళీకృష్ణ,నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

ఎమ్మెల్సీ శివరామరెడ్డి మాతృమూర్తి
వైకుంఠ సమారాధన...

- హాజరైన ప్రజాప్రతినిధులు నాయకులు

కీర్తిశేషులు లలితమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

విశాలాంధ్ర–ఉరవకొండ: ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రివిలైజ్ కమిటీ చైర్మన్ వై.శివరామిరెడ్డి మాతృమూర్తి కీర్తిశేషులు వై.లలితమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమం గురువారం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి లలితమ్మ కుమారులు అయిన ఎమ్మెల్సీ వై శివరామి రెడ్డి, ఎమ్మెల్యేలు సాయి ప్రసాద్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, బాలనాగిరెడ్డి, సీతారామి రెడ్డితో పాటు అనంత వెంకటరామిరెడ్డి, శంకర్ నారాయణ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, మెట్టు గోవింద్‌రెడ్డి, యువనేత భీమిరెడ్డి, వీరితో పాటు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలకు చెందిన అనేకమంది ప్రజాప్రతి నిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై లలితమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్సీని వారి సోదరులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎన్ని కష్టాలు వచ్చినా పరిటాల కుటుంబం మీ వెంటే

- **చంద్రబాబును సీఎం చేయడమే మా లక్ష్యం**
- **మాజీ మంత్రి పరిటాల సునీత**

విశాలాంధ్ర–రాప్తాడు: మా కుటుంబానికి ఎన్ని కష్టాలు ఇబ్బందులు ఎదురైనా.. మా ప్రయాణం టీడీపీతోనేనని, చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని మాజీ మంత్రి పరిటాల సునీత స్పష్టం చేశారు. రాప్తాడులో జరిగిన ప్రజాగళం సభలో ఆమె మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గానికి టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మేలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా పేరూరు ప్రాజెక్టుకు రూ.804 కోట్లు విడుదల చేశారని, అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాజెక్టును పూర్తిగా పక్కకు పెట్టేశారని... కనీసం రైతులకు పరిహారం కూడా ఇవ్వలేదని.. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రాప్తాడు వేదికగా లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని, అలా చేయకపోతే మీసం తీయించుకుంటానని సవాల్ చేశారని... ఇప్పుడు ప్రకాష్ రెడ్డి దానికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో ఒక రాప్తాడు నియోజకవర్గంలోనే 3వేలకు పైగా కేసులు పెట్టారని... అయినా పార్టీ శ్రేణులు ఎక్కడా వెనక్కు తగ్గకుండా పనిచేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల అవినీతి వలన అభివృద్ధి ఆమడ దూరం పోయిందని విమర్శించారు. జాకీ పరిశ్రమ ఏర్పాటుకు రూ.15కోట్లు డిమాండ్ చేయడంతో తెలంగాణకు తరలిపోయిందన్నారు. రాక్రీట్ సంస్థ ద్వారా ఇళ్లు నిర్మిస్తామని.. సుమారు రూ.200 కోట్ల వరకు అక్రమాలకు పాల్పడి పేదలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రకాష్ రెడ్డి .. తన పరిస్థితి బాగాలేదని ఈసారి ఎన్నికల్లో గెలవకపోతే నా ఫోటోకు దండ వేయాలంటూ సానుభూతి మాటలు మాట్లాడారని...ఆ ఎన్నికల్లో వైసిపి నాయకులు కష్టపడి గెలిపిస్తే వారిని దారుణంగా మోసం చేశాడన్నారు. కనీసం వారిని ఇంట్లో అడుగుపెట్టనిచ్చిన పరిస్థితి కూడా లేదన్నారు. వందల కోట్లు సంపాదించుకొని కార్యకర్తలను విస్మరించిన వ్యక్తి ప్రకాష్ రెడ్డి అని...ప్రస్తుతం వైసీపీ వారే ఆయనకు వ్యతిరేకంగా మారారన్నారు. అదేవిధంగా నియోజకవర్గ సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. తాము ప్రచారానికి వెళ్లిన సమయంలో అనేక సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని.. వాటిని పరిష్కరించే బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, తొలగింపు సంక్షేమ పథకాలు అందకుండా చేయడం వంటివి ఉన్నాయన్నారు. పేరూరు, సోమరవాండ్ల పల్లి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడంతో పాటు, రైతులకు నేటి దర ప్రకారం పరిహారం ఇవ్వాలని, గంగులకుంట చెరువుకు నీరు అందించడం, జాకీ పరిశ్రమ స్థానంలో ఇతర పరిశ్రమలు నెలకొల్పి స్థానికులకు ఉపాధి కల్పించే బాధ్యత మీ భుజస్కంధాలపై వేస్తున్నామన్నారు. అనంతపురం రూరల్ కాలనీలకు తాగునీరు, నడిమి వంక కాల్వ ప్రొటెక్షన్ వాల్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాప్తాడు సభలో హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి.కె పార్థసారథి, ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, అనంతపురం జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు, పెనుకొండ అభ్యర్థి సవితమ్మ, జనసేన పవన్ కుమార్, బీవీ వెంకట్రాముడు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ..

ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు

విశాలాంధ్ర–యాడికి : మండలంలోని రాయలచెరువులోని ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో గురువారం పలు ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేపట్టారు. శ్రీనివాస ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో ఎరువులు, పురుగు మందుల నిల్వలు మరియు రికార్డులు పరిశీలించి రూ.1,50,000/- ఎరువుల రికార్డులు సరిగా లేని కారణంగా నిలుపుదల ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మన గ్రోమోర్ పత్తి విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతుకూ బిల్లు ఇవ్వాలని , ఇవ్వని పక్షంలో లైసెన్సులు రద్దు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ఎస్సై ఫణీంద్ర, ఏఓ వాసు ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా పాల్గొన్నారు.

ఆదరించండి.. గెలిపించండి..

- **మీ సేవకుడిగా పని చేస్తా**
- **ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు**

విశాలాంధ్ర–శింగనమల: నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనను గుర్తించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారని, నియోజకవర్గంలోని ప్రజలందరు ఆదరించి, దీవించి గెలిపించాలని వీరాంజనేయులు అన్నారు. యల్లనూరు మండలం నీర్జాంపల్లి, లక్షుంపల్లి, దంతలపల్లి, గడ్డంవారిపల్లి, లింగారెడ్డిపల్లి, మల్లాగుండ్ల గ్రామాలలో పార్టీ నాయకులతో కలసి మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా వైయస్సార్సిపి గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని ఆయన చేపట్టారు,ముందుగా గ్రామాల్లో పార్టీ శ్రేణులు నీరాజనం పలుకుతూ స్వాగతం పలికారు,ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమం అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ, రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధికమెజార్టీతో గెలిపించాలని కరపత్రాలు అందజేస్తూ అభ్యర్థించారు. నిరుపేదలకు తోడుగా సామాజిక న్యాయాన్ని చేతల్లో అమలు చేసి చూపిస్తున్న ప్రభుత్వం మనదే నన్నారు. నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలందరికీ కులం, మతం, రాజకీయం చూడకుండా సామాజిక న్యాయం చేసిన ఘనత జగనన్నకు దక్కుతుం దన్నారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చెప్పిన మాట ప్రకారం నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసి చూపించారన్నారు. 2014 లో చంద్రబాబు నాయుడు తప్పుడు వాగ్దానాలు ఇచ్చి ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. మళ్లీ అదే విధంగా 2024 లో అధికారంలోకి రావడానికి గతంలో చెప్పిన వాగ్దానాలను పదేపదే ప్రజలకు చెబుతూ మళ్లీ మోసం చేయటానికి వస్తున్నారని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు
జాగ్రత్తలు తీసుకోవాలి

- సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబు



విశాలాంధ్ర–ఉరవకొండ : డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రైవర్లు అప్రమ త్తంగా, జాగ్రత్తగా ఉండాలని ఉరవకొండ అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. గురువారం ఉరవకొండలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద క్యాబ్ డ్రైవర్లకు క్షేమకరమైన, ప్రమాద రహితమైన డ్రైవిం గ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ప్రమాదాలు జరగకుండా ప్రయాణికులను సురక్షిత ప్రదేశాలకు చేర్చే విషయంలో డ్రైవర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదన్నారు. రోడ్డు నియమ, నిబంధనలు పాటించి ఓర్పు,సహనంతో డ్రైవింగ్ చేయాలని సూచిం చారు. ప్రతి ఒక్కరికీ కుటుంబ బరువు బాధ్యతలున్న విషయాన్ని గుర్తు చేసుకొని, ప్రమాదాలు జరిగితే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ముసుగువీరుడు బయటకు వస్తున్నాడు జాగ్రత్త

- గంజాయి నుండి రాష్ట్రానికి విముక్తి కల్పిస్తాం..
- అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేస్తా..
- ప్రజా గళం సభలో మాజీ సీఎం చంద్రబాబునాయుడు


మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

విశాలాంధ్ర, కదిరి : రానున్న ఎన్నికలలో మరో మారు రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి ముసుగు వీరుడు జగన్ వస్తున్నారని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. గురువారం కదిరి పట్టణంలో జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ రాయల సీమలో సాగునీటి ప్రాజెక్టులకు దివంగత నేత నందమూరి తారకరామారావు అన్నారు. రాష్ట్రంలో అడుగున అరాచకం రాజ్యమేలుతుందన్నారు. మరో మారు టీడీపీ అధికారంలోకి వస్తే రైతులకు 90 శాతం సబ్సిడీతో బిందు సేద్య పరికరాలు, కదిరి పట్టణానికి చెర్లోపల్లి నుండి తాగునీరు, అండర్ డ్రైనేజీ, హిందూ స్మశాన వాటిక, కోల్డ్ స్టోరేజీ, ఇంజనీరింగ్ కాలేజీ, రింగ్‌రోడ్డు, రాయచోటి కదిరి పూర్తి చేస్తామన్నారు. అధికారం చేపట్టిన వందరోజుల్లో మెగా డీఎస్సీపై మొదటి సంతకం చేస్తామన్నారు. వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా బెంగళూరు నుండి, ఎంపీ అభ్యర్థిగా బళ్లారి నుండి, వీరికి గెలుపు కోసం పుంగనూరురెడ్డి పనిచేస్తున్నారని ఎద్దేవ చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి, ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాల నిండిన ప్రతిఒక్కరికీ రూ.1500లు, తల్లికి వందనం ద్వారా చదువుతున్న ప్రతి పిల్లవానికి రూ.15 వేలు, దీపం పథకం ద్వారా మూడు ఉచిత సిలిండర్లు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం రైతు సంక్షేమం కోసం ఏటా రూ.20 వేలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి, జనసేన నాయకులు బైరవ ప్రసాద్, బీజేపీ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు వాల్మీకి పవన్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు

గరుడ వాహనంపై ఊరేగిన నారసింహుడు

విశాలాంధ్ర-కదిరి : నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్కటైనా శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా పదవ రోజు నారసింహుడు ప్రజా గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.ఇందులో భాగంగా గురువారం స్వామి ఇలవేల్పులు ఖాద్రీశుని దర్శనం కోసం వేకువ జాము నుండి పిల్ల పాపలతో కలిసి ప్రత్యేక పూజలు చేసి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకొని కానుకలు సమర్పించారు. ఖాద్రీశుని ప్రత్యేకంగా అలంకరణ చేసి పల్లకీలో ఉంచి ఆలయ ప్రధాన అర్చకులు ఏవి.నరసింహచా ర్యులు, పార్థసారదిచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సంధ్యా సమయంలో తిరుమాడ వీధులలో విహరించిగా భక్తులు భక్తి శ్రద్ధలతో భజనలు చేస్తూ కాయకర్పూరం అందచేసి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కాలక్షేమం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టు కుంటున్నాయి. భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా డీఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా కాంబోజి రెడ్డెప్పశెట్టి, విజయ లక్ష్మి కుమారులు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మవరం వాసులకు చిలకం క్షమాపణలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి గత కొన్ని నెలలుగా సేవ్ ధర్మవరం అనే కార్యక్రమంలో ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి భరోసా కల్పించి అవన్నీ నెరవేర్చలేకపోతున్నందునకు ధర్మవరం ప్రజలకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి క్షమాపణ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు వారి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ మిత్రపక్ష అభ్యర్థిగా బీజేపీ అభ్యర్థి సత్య కుమార్‌యాదవ్ నియమించి నందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని, కార్యచరణతో ప్రజల ముందుకు వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకొని ,ఆ విషయాలన్నీ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు. అలాగే బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్కు తెలియజేస్తానని, ప్రజాభిప్రాయము జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల అభిప్రాయము అలాగే పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు మా నిర్ణయాన్ని తెలియజేస్తామని తెలిపారు.

త్వరలో భగవద్గీత పోటీ పరీక్షలు

- ధర్మవరం ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు

విశాలాంధ్ర-ధర్మవరం: భగవద్గీత పోటీ పరీక్షలు త్వరలో అనంతపురం ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గురువారం ధర్మవరం ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు తెలిపారు. 8 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరకు అన్ని వయసులో ఉన్నవారు పాల్గొనవచ్చునని తెలిపారు. రూ.10 లక్షల విలువ చేసే బహుమతులు అందజేస్తామని, ఆసక్తి గలవారు రూ.350లు ప్రవేశ రుసుమును చెల్లించాలని, భగవద్గీత యధాతతం, చూచి రాత పుస్తకం ఉచితమని తెలిపారు. ఉమ్మడి జిల్లా మొదటి కేటగిరి 8 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వారు మొదటి బహుమతికి లక్ష రూపాయలు, రెండవ బహుమతి రూ.50వేలు, మూడవ బహుమతి రూ.25వేలు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా 15 సంవత్సరాల నుండి 24 సంవత్సరములు కేటగిరి వారికి కూడా ఇదే నగదు బహుమతులు, తదుపరి 25 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వారికి కూడా ఇదే నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. ప్రతిభావంతులకు మండల వారీగా ప్రోత్సాక బహుమతులు కూడా ఇస్తామన్నారు. భగవద్గీత భగవద్గీత వర్క్ షీట్ పుస్తకాలు కూడా తమ వద్ద లభిస్తాయని తెలిపారు. పోటీ పరీక్షల తేదీలు త్వరలోనే ప్రకటిస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎండాకాలంలో అదనపు తరగతులు నిర్వహించరాదు..

మాట్లాడుతున్న ఎంఈఓలు రాజేశ్వరి దేవి, గోపాల్‌నాయక్

విశాలాంధ్ర- ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఎండాకాలం అధికంగా ఉన్నందున ఏ ఒక్కరూ కూడా అదనపు తరగతులు నిర్వహించరాదని మండల విద్యా శాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్‌నాయక్ తెలిపారు. ఎండా కాలంలో ఉండాల్సిన పద్ధతులపై విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు కూడా ఇవ్వాలని తెలిపారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్ద, బావుల వద్దకు ఈతకు పంపరాదని, సరియైన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాలుపోయే అవకాశం ఉందని తెలిపారు. ఎండలు అధికంగా ఉన్నందున గొడుగు వాడాలని, నీరు అధికంగా సేవించాలని తెలిపారు.

టీడీపీ అధికారంలోకి వస్తే రైతులకు పెద్దపీట

మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి: రానున్న 2024 ఎన్నికలలో టిడిపి అధికారం లేఖ వస్తే రైతులకు పెద్దపీట వేస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. గురువారం ఆమె విలేకరుల మాట్లాడుతూ, జగన్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందన్నారు. 2024 నాటికి రాష్ట్రంలో పూర్తిగా మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్ రెడ్డి, మద్యపానం నిషేధం చేయకపోగా తన సొంత బ్రాండ్లతో నాసిరకమైన మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు అన్నారు. జగన్ రెడ్డి నిరంకుశ పాలనని ఎండగట్టాలని, వ్యవస్థలో మార్పు, విధానాల్లో మార్పును ఏపీ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రాన్ని జగన్ అప్పులు పాలు చేశాడని, ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు అందడం లేదన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఉద్యోగులకు, పింఛను దారులకు ప్రతినెలా నెల ఒకటో తారీఖు నాటికి జీతాలు, పెన్షన్ అందిస్తామన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు సార్లు కరెంట్ చార్జీలు పెంచా రన్నారు. ఐదేళ్లలో టీడీపీ సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేసింది. నీటి లభ్యత ఉంటేనే ఏ ప్రాంతంలో అయిన పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందుతాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. తల్లికి వందనం ద్వారా ఎన్డీయే ప్రభుత్వం పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ. 15,000 ఇస్తుంది. అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ.20వేలు అందజేస్తాం. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తాం.18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కూడా ఉంటుంది. బీసీ వర్గాలకు 50 ఏళ్లకే రూ.4 వేలు పింఛన్ అందజేస్తామని, మహిళలకు కలలకు రెక్కలు పథకం కింద వడ్డీలేని రుణాలు అందజేసి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాం. చేనేత కార్మికులకు అండగా నిలిచి వారికి న్యాయం చేస్తాం వైఎస్ఆర్‌సీపీకి వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటంలో మనతో కలిసి వచ్చే ప్రజల గొంతుకే ప్రజాగళం అన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి...

విశ్వదేపా సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్లమరం చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి దేవరకొండ చంద్ర

విశాలాంధ్ర-ధర్మవరం: ఉచిత కంప్యూటర్ శిక్షణను ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు గృహిణులు సద్వినియోగం చేసుకోవాలని విశ్వదేపా సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్లమరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్, కార్యదర్శి దేవరకొండ చంద్ర తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నామని, వందలాది మంది శిక్షణ పొంది ఉపాధి కూడా పొందుతున్నారని తెలిపారు. పేదరికానికి చదువు, అడ్డంకి కారాదన్న ఉద్దేశంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కీర్తిశేషులు కోలవరం సంజీవరెడ్డి కీర్తిశేషులు నారాయణమ్మల జ్ఞాపకార్థం గత 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత నెల 17వ తేదీని తరగతుల ప్రారంభమయ్యాయని, డీసీఏ, అడ్వాన్స్, ఎంఎస్ ఆఫీస్, షీ లాంగ్వేజ్, టాలీ, ఫోటోషాప్, తెలుగు, హిందీ టైపింగ్ కోర్సులు కూడా శిక్షణ ఇస్తామన్నారు. నేత దానం చేయువారు మా విశ్వదీప సేవా సంఘంను సంప్రదించాలని తెలిపారు.

మరకత నంది భక్తులకు దర్శనం

విశాలాంధ్ర-ధర్మవరం: కర్ణాటక రాష్ట్రం నుండి ప్రపంచంలోనే ఏకైక మరకత నంది అనే విగ్రహాన్ని ధర్మవరం పుర ప్రజల సందర్శనార్థం ఈనెల 29వ తేదీ శుక్రవారం ఆర్యవైశ్య శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్ తెలిపారు. ఈ సదవకాశాన్ని భక్తులు వినియోగించుకోవలసినదిగా వారు తెలిపారు. ఈ మరకత నందిని సందర్శించిన వారికి అన్ని శుభాలే జరుగుతాయని, కష్టాల నుండి విముక్తులవుతారని వారు తెలిపారు.

కిడ్నాప్ కేసులో నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఈనెల 24వ తేదీ ఆదివారం తెల్లవారు జామున చికెన్ సెంటర్ నిర్వాహకుడు ఉప్పు వెంకటాచలపతిని కిడ్నాప్ చేసిన నిందితులను గురువారం ఉదయం ముదుగుబ్బ మండలం రాళ్ల అనంతపురం వద్ద అరెస్టు చేసినట్టు పుట్టపర్తి డిఎస్పి వాసుదేవన్, కొత్తచెరువు సీఐ రాజా రమేష్ తెలిపారు. కొత్తచెరువు పోలీస్ స్టేషన్లో గురు వారం విలేకరులతో కేసు వివరాలు వెల్లడించారు. చికెన్ సెంటర్ నిర్వా హకుడు ఉప్పు వెంకటాచలపతి వరుసకు బామర్ది పెనుగొండకు చెందిన మైలాపురం భాను చంద్ర అలియాస్ భాను, పెనుగొండలో పంచర్ షాపులు నిర్వహించు కుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే బావను డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయగా ఆయన ఇవ్వనందుకు పథకం ప్రకారం కిడ్నాప్‌నకు పాల్పడ్డారన్నారు. ఈయనతో పాటు సికేపల్లి మం డలం నాగసముద్రం గ్రామానికి చెందిన శ్రావణ్, రద్దం మండలం బసం పల్లి గ్రామానికి చెందిన హరిజన సూరి, కడప జిల్లాకు చెందిన రిషికేశవరెడ్డి, విష్ణువర్ధన్, కందుకూరి శివ కిషోర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, ఇరగమ్‌రెడ్డి గంగాధర్ రెడ్డి, వీరు అంతా కలిసి ఆ రోజు తెల్లవారుజామున చికెన్ సెంటర్ వద్దకు వస్తుండగా బలవంతంగా కారులో వేసుకొని ముదు గుబ్బ వైపు ప్రయాణిస్తుండగా ఎస్పీ మాధవరెడ్డికి సమాచారం అందజేయ దంతో ఆయన ఆదేశాల మేరకు పోలీస్‌స్టేషన్లను అప్రమత్తం చేయడంతో ముదుగుబ్బ వద్ద నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. కారు ఒక ప్లాస్టర్ 8 సెల్ ఫోన్లు 18 వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎస్పీ, సిఐ రాజా రమేష్‌ని, పోలీసులను, అభినందించి నగదు రివార్డుని ప్రకటించారు అన్నారు. నిందితులను ఈరోజు కోర్టులో హాజరు పరచడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో పోలీసులు. జీవన నాయక్, హర్ష పాల్గొన్నారు.

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

చిలకంపై కేసు కొట్టివేత..

విశాలాంధ్ర-ధర్మవరం : 2019లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ధర్మవరం నకు వచ్చినప్పుడు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పై అక్రమంగా పెట్టినటువంటి కేసులో ధర్మవరం కోర్టుకు హాజరు కావడం జరిగింది. లాయర్ల వాదోపవాదాలు విన్న తర్వాత జడ్జి మధుసూదన్ రెడ్డిని నిర్దోషిగా తీర్పును ప్రకటించారు. దీంతో జనసేన అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నాపై అక్రమంగా పెట్టే కేసులు ఎప్పుడూ కూడా విజయం సాధించవని, కోర్టు మీద విశ్వాసం ఉన్నందునే నన్ను నిర్దోషిగా తెలుపుతూ తీర్పు ఇవ్వడం బట్ట సంతోషాన్ని వ్యక్తం చేశారు.

టీడీపీ విజయానికి

కలసికట్టుగా పనిచేద్దాం..

- మాజీ మంత్రి పల్లె

విశాలాంధ్ర-బుక్కపట్నం : టీడీపీ విజయానికి ప్రతిఒక్కరూ కలిసి కట్టుగా సైనికుల్లా పనిచేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలోని మాజీ మంత్రి డాక్టర్ పల్లె నివాసంలోబుక్కపట్నం మండలం కృషాపురం, మారాల, యాదాలంక పల్లి,టీడీపీ నాయకులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. టీడీపీ తీసుకొచ్చిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకం ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. 50 ఏళ్లు నిండిన బీసీలకు ప్రతినెల రూ.4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో అమ్మకు వందనం పథకం ద్వారా 15000 అందిస్తామన్నారు. ప్రతి మహిళ కు ఆడబిడ్డ నిధి కింద ఏటా రూ.18000 మంజూరు చేస్తామన్నారు. ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. అర్హులైన రైతుకు ఏడాది కి పంట సాయం కింద రూ.20 వేలు చొప్పున అందజేస్తామని తెలిపారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో బూత్ స్థాయి ఇన్‌ఛార్జ్లు, యూనిట్ ఇన్‌ఛార్జ్లు క్లస్టర్ ఇంచార్జ్లు ఈ ఎన్నికల్లో అత్యంత కీలకంగా పనిచేయాలని అన్నారు. ప్రత్యర్థి పార్టీ చేసే కుట్రలను దొంగ ఓట్లను అరికట్టాలని మన కార్యకర్తలు అందుకు సంసిద్ధులు కావాలన్నారు.మన పిల్లల భవిష్యత్తు కోసం చంద్ర బాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో టీడీపి జెండా ఎగరాలంటే పల్లె సింధూర రెడ్డి గారి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్లిరెడ్డి, వడ్డెర సాధికారత కమిటీ అధ్యక్షుడు పల్లపు రవీంద్ర, కటారుగంగాధర్, నారాయణ స్వామి, రెడ్డెప్ప, కిష్టప్ప, ఆంజనేయులు, హరి, నాగరాజు, రవి, పుల్లప్ప, అబ్దుల్లా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుకొండ బార్ కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం పోలింగ్ ఆఫీసర్స్ నాగరాజు నవ శివశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా వాల్మీకి శ్రీనివాసులు, జనరల్ సెక్రెటరీగా కురుబ అశ్వర్థ నారాయణ, జాయింట్ సెక్రెటరీగా జావీద్ హుస్సేన్, లైబ్రరీ సెక్రెటరీగా బోయ లీలారాణి, ట్రెజరర్‌గా విక్రాంతనాయక్ ,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా నాగిరెడ్డి, బాలాజీ, రంగనాథ్ ,ఎన్నికైనట్లు ప్రకటించారు. పోలింగ్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ న్యాయవాదులు సభ్యత్వం చెల్లించి తమ ఓటు హక్కును వినియోగించు కోవాల్సి ఉంటుంది. వసూలు అయిన సభ్యత రుసుమును బార్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం లో రికార్డుల మేరకు సభ్యుల బాగోగుల కోసం వినియోగించుకోవాల్సి ఉంటుంది. వినియోగించిన మొత్తానికి లెక్కాచారం లెడ్జెర్ తయారు చేయవలసి ఉంటుంది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి రూల్స్ ప్రకారం 2022-23 సంవత్సరానికి సంబంధించి వసూలైన మొత్తాన్ని లెక్కచారం చూపలేదని అలాగే 23 -24 సంవత్సరాల సంబంధించి సభ్యులు మొత్తం 68 ఉండగా అందులో 33 మంది మాత్రమే తమ సభ్యత రుసుము చెల్లించారని, పోటీ చేసిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని నాగరాజు తెలిపారు. నూతన బార్ సోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ న్యాయవాదుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రమ పావని రాయల్, కిరణ్ కుమార్, బాలాజీ, ఇతర న్యాయవాదులు గుమస్తాలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే మా విజయానికి సోపానాలు : ఎమ్మెల్యే సతీమణి సుప్రియ

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ సంక్షేమ పథకాలే విజయాన్ని చేకూర్చుతాయని ఎమ్మెల్యే సతీమణి సుప్రియ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు 16 వ వార్డు, ఏడవ వార్డులలో ఇంటింటా ప్రచారం చేశారు.బలిజ కళ్యాణ మండపం వద్ద నుండి ఇంటింటికి ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి అభివృద్ధి చేస్తూ ఉంటే కొన్ని పార్టీల వారు బురద జల్లడం మానుకోవాలని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, వేయించి, ధర్మవరం ఎమ్మెల్యేగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని జరిపించా లని తెలిపారు. జగన్మోహన్ రెడ్డిని మరోసారి రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రజల ఆశీస్సులు అందజేయాలని తెలిపారు. మరిన్ని సమస్యలను పరిష్కరించే దిశగా పాటుపడతారని తెలిపారు. కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ కేతా లోకేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరాం రెడ్డి, షమీం బేగం, పట్టణ వార్డు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

రోగులకు సేవ..

దైవ సేవతో సమానం

సత్యసాయి భజన మండలి నిర్వాహకులు

ధర్మవరం ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు, పాలు పంపిణీ

రోగులకు పాలు అందజేస్తున్న సత్యసాయి భజన మండలి సభ్యులు

విశాలాంధ్ర-ధర్మవరం : రోగులకు సేవ చేయుట దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని 200 మంది రోగులకు పాలు, బ్రెడ్, బిస్కెట్లను పంపిణీ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ దాతల సహాయ సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, దాతలకు ప్రత్యేకంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి వ్యక్తి తనకు ఉన్న దానిలో దాన సేవను అలవర్చుకోవాలని తెలిపారు. అప్పుడే మానవతా విలువలు పెరుగుతాయని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నజీర్, మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి భజన మండలి వారు చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు నిజంగా రోగులకు వరంగా మారాయని తెలిపారు. వీరు ఉదయం పూట అల్పాహారంతో పాటు మరికొన్ని రోజులు భోజన పంపిణీ కూడా చేయడం నిజంగా అభినందించే తగ్గ విషయమని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలకు చేయూత ఇస్తున్న దాతలకు, శ్రీ సత్యసాయి భజన మండలి వారికి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు.

మూల్యాంకనం విధుల నుంచి మినహాయింపునివ్వాలి ..

మాట్లాడుతున్న ఎస్‌టీయూ నాయకులు

విశాలాంధ్ర-ఎన్‌పికుంట : దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను, చంటి బిడ్డ తల్లులను మూల్యాంకనం విధులనుండి మినహాయింపు ఇవ్వాలని ఎస్‌టీయూ జిల్లా కార్యదర్శి హరి ప్రసాద్‌రెడ్డి ఎస్‌టీయు సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్‌టీయూ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్‌టీయు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను, ఉదయం నుండి సాయంకాలం వరకు కూర్చోవడానికి వీలు కాని వెన్ను నొప్పితో బాధపడుతున్న ఉపాధ్యాయుల మినహాయింపు ఇవ్వాలన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజులు మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రాలలో కనీస వసతులైన బల్లలు, కుర్చీలు, ఎండ తీవ్రతను దృష్ట్యా కూలర్స్, ఫ్యాన్స్, కూల్ వాటర్స్ ,మహిళలకు, పురుషులకు వేరువేరు వాష్ రూమ్స్‌లు తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు సందీప్ కుమార్, షరీఫ్, షఫీ, రమణయ్య, రహీమ్, ముషీర్ అహ్మద్,మంజు భార్గవి, వహీదా, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 29, మార్చి 2024

తాగునీటి ఎద్దడి తలెత్తరాదు..

- తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- సేవ్ వాటర్ క్యాంపెయిన్ యాక్షన్ ప్రణాళిక రూపొందించాలి...
- వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర అనంతపురం వైద్యం : వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వేసవిలో తాగునీటి సరఫరాపై జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, డీపీఓ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు, ఏఈలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా కూడా తాగునీటి ఎద్దడి ఎదురు కాకుండా చూడాలన్నారు. జిల్లాలో 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, వచ్చే రెండు, మూడు నెలలు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. పీఏబీఆర్ తాగునీటికి ప్రధాన వనరుగా ఉందని, ఉన్న నీటిని చాలా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. జిల్లాలో పైప్లైన్ లీకేజీ, అదనపు వాల్ డిఫాల్ట్స్ ని అరికట్టడం, స్కీమ్స్ పనిచేసేలా చేయడం, జల్ జీవన్ మిషన్ పనులు చేపట్టడం ఎప్పటికప్పుడు చేయాలన్నారు. గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులు అందుబాటులో ఉన్నాయని, గ్రామపంచాయతీలో 38.28 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని,.. జిల్లాలో ఎక్కడైనా తాగునీటికి ఇబ్బంది ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారుల పర్యవేక్షణ లేక నీటి ఇబ్బంది ఎక్కడ తలెత్తకూడదని, ఎక్కడైనా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయిలో పలు ఫిర్యాదులు వస్తున్నాయని, ఫిర్యాదులు రాకుండా అధికారులు యాక్టివ్ గా పని చేయాలన్నారు. రాయదుర్గం, ఉరవకొండ ప్రాంతాల్లో నీటి సమస్యపై ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. నీటి సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో కంట్రోల్ రూమ్ ని, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మండల, పట్టణ ప్రాంతాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ పై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఎక్కడైనా నీటి సరఫరాలో సమస్య వచ్చినా తెలుసుకోవాలని, ముందుగానే ప్రతి స్కీమ్ ని పరిశీలన చేసుకుని అవి పనిచేసేలా చూడడం ఎంపీడీవోల బాధ్యత అన్నారు. చివరి ఇళ్ల వరకు తాగునీటి సరఫరా చేయాలని, చివరి ఇళ్ల వరకు నీరు సరఫరా అవుతోందా లేదా అనేది పరిశీలన చేయాలన్నారు. సేవ్ వాటర్ క్యాంపెయిన్ చేపట్టాలని, నీటి వృధా అని అరికట్టాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇందుకోసం యాక్షన్ ప్రణాళిక రూపొందించాలన్నారు. చాలా చోట్ల నిధులు అందుబాటులో ఉన్న ఉపయోగించడం లేదని, నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. తాగునీటి కోసం విద్యుత్ కనెక్షన్లు ఎప్పటికప్పుడు ఇచ్చేలా ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈతో నిత్యం సమన్వయం చేసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ జవహర్‌కుమార్ పాల్గొన్నారు.

బుక్కపట్నంలో చలివేంద్రం ఏర్పాటు..

విశాలాంధ్ర-బుక్కపట్నం : స్థానిక తేరు కూడలిలో బసవేశ్వర స్వామి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో గురువారం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వేసవి కాలంలో ఇతర గ్రామాల నుంచి ప్రయాణికులు బస్సులలో రాక పోకలు సాగిస్తుంటారని వారి దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సంజీవ రాయుడు, దాసరి శ్రీనివాసులు, బాలాజీ, నాగభూషణం, సతీష్ రాయల్, నారా యణస్వామి, గంగాధర్, టైలర్ శివ,సంగా చిట్టి,వెంకటరాముడు, భాస్కర్ రాయల్, రామాంజి, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలు బేఖాతర్

ఇంటింటా వైసీపీ కార్యక్రమంలో వాలంటీర్ ప్రచారం

కళ్లు మూసుకున్న అధికారులు ఇదేమి విడ్డూరమంటున్న ప్రజలు

విశాలాంధ్ర, గోరంట్ల : ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఎన్నికల నిబంధనలను ఉల్లంగిస్తూ గ్రామ వాలంటీర్ ఇంటింటా వైసీపీ ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్న సంఘటన చోటుచేసుకుంది, శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం బూదిలి గ్రామ వాలంటీర్ రమేష్ బుధవారం మండలంలోని గంగాదేవి పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ రామాంజనేయులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటా వైసీపీ ప్రచార కార్యక్రమంలో గ్రామ వాలంటీర్ పాల్గొంటూ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీంతో నిబంధనలు ఉల్లంఘించి ప్రచారంలో పాల్గొంటున్న వాలంటీర్ పై పలువురు వాలంటరీ స్వయంగా వచ్చి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నట్లు తెలిపారు,దీనిపై అధికారులు విచారణ జరిపి ఇంటింట ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్న గ్రామ వాలంటీర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మాజీ జెడ్పీటీసీ సతీమణి మృతికి పలువురు సంతాపం...

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని నాగులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెనుకొండ మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు మాజీ ఎంపీపీ నాగలూరు నారాయణస్వామి సతీమణి నాగలక్ష్మమ్మ(55) అనారోగ్యంతో మరణించగా ఆ గ్రామానికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించిన పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి, వైసీపీ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చాచి మృతురాలికి సంతాపాన్ని తెలియజేశారు.

చంద్రబాబును కలిసిన సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ.. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా ప్రజాగలం నిర్వహిస్తున్న రాప్తాడు నియోజకవర్గ కేంద్రంనికి విచ్చేసిన చంద్రబాబును పెనుకొండ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు చంద్రబాబు రాబోయే ఎన్నికలలో కష్టపడి పనిచేసుకుని విజయం సాధించాలని అందరినీ కలుపుకొని పోవాలని సూచించారని తెలిసింది.

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పనిచేయాలి..

విశాలాంధ్ర-రాప్తాడు: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బీఎల్ఓలు ఏ పార్టీకి సంబంధం లేకుండా ఒత్తిడికి లోను కాకుండా ఎన్నికల కమిషన్ నిబంధనలు ప్రకారం విధులు నిర్వర్తించాలని ఎన్నికల నమోదు అధికారి వసంతబాబు ఆదేశించారు. గురువారం రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. రాప్తాడు నియోజకవర్గం బీఎల్ఓలు ఫారం-6 క్లైయిములను క్షేత్రస్థాయిలో జాగ్రత్తగా విచారణ చేసి అర్హత ఉండి గ్రామంలో నివాసం ఉన్నవారికి సిఫారసు చేయాలన్నారు. అదేవిధంగా 18 ఏళ్ల నిండిన వారు కాకుండా వారి తరఫున మరొకరు ఇతరులకు సంబంధించిన ఫారం-6 దరఖాస్తులను అప్లై చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు, కనగాన పల్లి, చెన్నేకొత్త పల్లి, రామగిరి మండలాలకు చెందిన ఫారం-6 దరఖాస్తు లను జాగ్రత్తగా పరిశీలించి సిఫార్సు చేయాలని ఆదేశించారు.

వృత్తి విద్యపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఎన్‌పి కుంట: మండల కేంద్రంలోని నంబులపూల కుంట వన్ సచివాలయంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు గురువారం వృత్తి విద్యపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు లెర్నెడ్ స్కిల్ ఫర్ లైఫ్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు కంప్యూటర్ స్కిల్స్‌పై వివరించారు. సచివాలయం నుండి లబ్ధిదారులు పొందే క్యాస్ట్, ఆదాయం ధ్రువీకరణ సర్టిఫికెట్ల నమోదుపై పిల్లలకు సచివాలయ సిబ్బంది తెలిపారు. విద్యార్థులకు బాల్య వివాహాల వలన వచ్చే అనర్థాలపై ఈఓఆర్‌డి మనోహర్ బాబు తెలియజేశారు. కార్యక్రమంలో సచివాలయ పంచాయతీ కార్యదర్శులు రమేష్ బాబు, ముబారక్, వెల్ఫేర్ అసిస్టెంట్ గంగ, గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి రిహానా, గురుకుల పాఠశాల సిబ్బంది రూపా రాణి తదితరులు పాల్గొన్నారు.

అగాపే ఆశ్రమంలో ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో గురువారం జమ్మలమడుగు లో నివాసముంటున్న దూళ్ళదేవిడ్ పాస్టర్ ఆగాపే ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఆశ్రమంలోని వృద్ధులు దుళ్ళ దేవిడ్ పాస్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆగాపే ట్రస్ట్ వ్యవస్థాప కులు బత్తుల ప్రసాద్, దుళ్ల దేవిడ్ పాస్టర్ మిత్రులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా 98 శాతం హాజరు

విశాలాంధ్ర-కొత్తచెరువు: జిల్లా వ్యాప్తంగా గురువారం జరిగిన పదవ తరగతి సాంస్క్రిట్ పరీక్షకు 98 శాతం విద్యార్థులు హాజరయ్యారని డీఈఓ మీనాక్షి తెలిపారు. జిల్లావ్యాప్తంగా 35 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా 1358 మందికి గాను 1334 మంది హాజరయ్యారని తెలిపారు.

అనాథ పిల్లల ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-ఉరవకొండ: విశ్రాంతి ఎక్సైజ్ ఎస్ఐ సాయినాథ్ 12 వ వర్ధంతి పురస్కరించుకొని ఉరవకొండ పట్టణంలో ఉన్న అనాథ పిల్లల ఆశ్రమంలో గురువారం సాయినాథ్ కుమారుడు ఎస్. సత్యనారాయణ, కోడలు కిరణ్మయి, మనవడు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము తన తండ్రి సాయినాథ్ జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వృద్ధ ఓటర్ల వివరాలను బీఎల్వోలు సేకరించాలి...

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా 38 పోలింగ్ కేంద్రాల పరిధిలోను బిఎల్వోలు వృద్ధ ఓటర్ల వివరాలను సేకరించాలని తాహసిల్దార్ కళావతి తెలిపారు. తాహసీల్దార్ కార్యాలయంలో గురువారం బీఎల్వోలతో సమావేశాన్ని నిర్వహించారు. 85 సంవత్సరాల పైబడిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపిందని, గ్రామాల్లో వారి వివరాలను సేకరించాలన్నారు. నూతనంగా ఓటర్ లిస్టులో పేర్లు చేర్చుకోవడానికి, చేర్పులు, మార్పులకు సమయం ఏప్రిల్ 13వ తేదీ వరకు పొడగించారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ స్వాతి, వీఆర్వోలు వేణు, శ్రీనివాసులు, బిఎల్వోలు శివప్రసాద్, గంగాధర్, సాయి పాల్గొన్నారు.

కేజీబీవీలో అడ్మిషన్లకు దరఖాస్తులు..

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2024 -25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరము అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6వ తరగతిలో 40 సీట్లు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో 40 సీట్లు చొప్పున ఖాళీలుగా ఉన్నాయని, ఈ సీట్ల భక్తి కోసం ఆసక్తి కలిగిన విద్యార్థులు ఏప్రిల్ 11వ తేదీన దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అలాగే దారిద్ర రేఖను విద్యార్థులతో పాటు అనాథ పిల్లలకు రాపోర్టు అయ్యి ఉండి బడి బయట ఉన్న పిల్లలు కూడా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంపీపీ ఉమాదేవి బొంబాయి రమేష్ నాయుడులను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-యాడికి: శ్రీ శివ లక్ష్మీచెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడంతో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్‌లకు ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బొంబాయి రామిరెడ్డి, ఈఓ దురాప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, చిట్టెంరెడ్డి బాలరెడ్డి, కోట చౌదరి, నాగప్రసాద్ పాల్గొన్నారు.

వైకాపా నుండి కాంగ్రెస్‌లో చేరిక

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని హెచ్.ఎంపల్లి కే.గొల్లహట్టి, ఆర్.గొల్లహట్టి కాలువపల్లి గ్రామానికి చెందిన లోకేష్ గౌడ చిక్కన్న, గోవింద రాజు గిరీష్, రఘు, కృష్ణమూర్తి కుమార్ రాజన్న,చిక్కన్న,శివన్న నారాయ ణప్ప, చిక్కాప్పయ్యలు వైకాపా పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్.గౌడప్ప ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి పీసీసీ అధ్యక్షుడు ప్రస్తుత సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి స్వగృహంలో కండువా వేసి వారిని సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీలను నెరవేర్చలేదని నవరత్నాలు ఒట్టి బూటకమని పేర్కొన్నారు. వైకాపా పార్టీని కష్టపడి గెలిపించినా తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో చేరమన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నాగరాజు. దొమ్మరహట్టి రామప్ప .శేషాద్రి.ఆర్. గొల్లహట్టి శ్రీనివాస్, టైల్స్ రమేష్ పాల్గొన్నారు..

వేరుశనగ పంట కోత ప్రయోగం

విశాలాంధ్ర-ఎన్‌పి కుంట : మండల పరిధిలోని మేకలచెరువు పంచాయతీ గంగెద్దుల వారి పల్లి గ్రామంలోని రైతు లక్ష్మిరెడ్డి సర్వే నంబర్ 565లోని ఎకరా విస్తీర్ణంలో జరిపిన వేరుశనగ పంట కోత ప్రయోగంను మండల వ్యవసాయ అధికారి లోకేశ్వరరెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. ఎకరాకు సరాసరి దిగుబడి (5ఐ5 చదరపు అడుగులలో 9.900 కేజీలు)12.2 క్వింటాళ్లు వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. మరికొమ్మదిన్నె, వెలిచెలమల గ్రామాలలో నిర్వహించిన పంట కోత ప్రయోగాల్లో కూడా సరాసరి దిగుబడి 14 క్వింటాళ్లు ఎకరాకు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బికే సిబ్బంది హరి, సున్ను భాష పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీల ద్రోహి చంద్రబాబు

ఎన్నికల ప్రచారంలో బి.ఎస్ మాక్బూల్..

విశాలాంధ్ర,కదిరి : చంద్రబాబు ముస్లిం మైనార్టీల ద్రోహి అని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితమంతా పొత్తులతో, కుయుక్తులతోనే సాగుతోందన్నారు.గురువారం రూరల్ మండల పరిధిలోని పట్నం పంచాయతీ ఏటిగడ్డ తండా, వీరేపల్లి పేట, రాచవారి పల్లి తండాలలో ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 4 శాతం రిజర్వేషన్ కల్పించి ముస్లిం మైనారిటీల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.ముస్లింలను గుర్తించి వారిని ఉన్నత పదవులలో కూర్చోబెట్టిన ఘనత రాష్ట్ర సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ముస్లింలపై కపట ప్రేమ నటిస్తున్న చంద్రబాబుని నమ్మితే రాబోయే రోజుల్లో మైనారిటీలకు సమస్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, జడ్పిటిసి భూక్యా రాధాకృష్ణ నాయక్, మండల కన్వీనర్ ప్రకాష్, సర్పంచ్ చలపతి నాయక్, ఎంపీటీసీ ఆనంద్ నాయక్, సుధీర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.